TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 125 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.29.11.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## కవిత మాటలు అవాస్తవం




హైదరాబాద్ అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు కాళేశ్వరం నీళ్లు వచ్చాయని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాటలు అవాస్తవమని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే కాళేశ్వరం నీళ్లను నిజామాబాద్ జిల్లాలోని ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్ట్‌లోకి, కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్ట్‌లోకి తీసుకొచ్చి నింపామని గుర్తు చేశారు. ఆ ప్రాజెక్టులోకి పై నుంచి నీరు రాకపోతే కాళేశ్వరం నీళ్లను కింది నుంచి తీసుకొచ్చి ఎస్సారెస్పీ పునరుజ్జీవం ప్రాజెక్టును దాదాపు రూ. 1,900 కోట్లతో పూర్తి చేశామని వివరించారు.

ఎస్సారెస్పీలోకి కింద నుంచి రివర్స్ పంపింగ్ చేసి వరద కాలువ ద్వారా నీళ్లు తెచ్చామని తెలిపారు. ఈ దృశ్యం జిల్లా ప్రజలు చూశారని పేర్కొన్నారు. తర్వాత వర్షాలు బాగా పడటం వల్ల మళ్లీ ఆ అవసరం రాలేదని తెలిపారు. కామారెడ్డి జిల్లాలోని నిజాం సాగర్ ప్రాజెక్టులోకి మంజీరా నుంచి నీళ్లు రాకుంటే కాళేశ్వరం నీళ్లను కొండపోచమ్మ సాగర్ నుంచి హల్దీ వాగు ద్వారా నిజాం సాగర్ ప్రాజెక్టులోకి తీసుకొచ్చామని గుర్తు చేశారు. స్వయంగా పోచారం గ్రామం దగ్గర నుంచి కొండ పోచమ్మ సాగర్ దగ్గర గేట్లు ఎత్తారని వివరించారు. ఇక్కడ కూడా తర్వాత వర్షాలు బాగా పడటం వల్ల ఆ అవసరం రాలేదని తెలిపారు. ప్యాకేజ్ 21 పనులు బీఆర్ఎస్ హయాంలోనే 70 శాతం పూర్తయ్యాయని పేర్కొన్నారు. ప్యాకేజ్ 22 ప్రాజెక్ట్ బీఆర్ఎస్ హయాంలోనే మంజూరు అయ్యి పనులు కూడా మొదలయ్యాయని వివరించారు.

చెరువు భూసేకరణ వివాదంలో పడటం మూలంగా కొంత కాలంపాటు పనులు నిలిచిపోయాయని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల కంటే కొద్ది ముందు ఈ వివాదం పరిష్కారం అయ్యిందని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్యాకేజ్ 21, ప్యాకేజ్ 22 పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. మిగిలిన పనులు పూర్తి చేయాలని కోరినా మొదలు పెట్టలేదని వివరించారు. వాస్తవాలు ఇలా ఉంటే ఎమ్మెల్సీ కవిత మిగిలి ఉన్న కొద్ది పనులు పూర్తి చేయకుండా అలసత్వం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నీలదీయాల్సింది పోయి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌పై నిందలు వేయడం ఎవరి లాభం కోసం చేస్తున్నారో కవిత ఆత్మ విమర్శ చేసుకోవాలని కోరారు.

# ఎత్తుకు పైఎత్తు




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: గ్రామీణంలో పంచాయతీపోరు రసవత్తరంగా సాగుతోంది. పార్టీలకు అతీతంగా జరగాల్సిన ఈ ఎన్నికలను రాజకీయపార్టీలు పరోక్ష మద్దతుతో నడిపిస్తున్నాయి. స్థానికంగా ఎక్కడికక్కడ తమ బలాబలాల్ని రుజువుచేసుకొనేందుకు ప్రధాన రాజకీయపార్టీలన్నీ చివరి వరకు వ్యూహరచన చేస్తూనే ఉన్నాయి. సహజంగా పంచాయతీ ఎన్నికల్లో అధికారపార్టీ మద్దతు ఉన్న అభ్యర్థులే ఎక్కువగా విజయం సాధిస్తూ ఉంటారు. గడచిన పదేండ్లలో ఇదే జరిగింది. కానీ రాష్ట్రంలో మారిన రాజకీయ సమీకరణాల నేపథ్యంలో అన్ని పార్టీలు క్షేత్రస్థాయిలో తమ పట్టును నిలుపుకొనేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నాయి.

నిన్న మొన్నటి వరకు అసెంబ్లీ, ఎంపీ, ఎమ్మెల్సీ, ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్. బీజేపీ పరస్పరం సహకరించుకున్నాయని అధికార కాంగ్రెస్‌పార్టీ ఆరోపణలు చేస్తూ వచ్చింది. కానీ ప్రస్తుత పంచాయతీ ఎన్నికల్లో క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్, బీజేపీలు వేర్వేరుగానే పోటీపడుతున్నాయి. తమ బలాబలాల్ని పెంచుకొనేందుకు తీవ్ర ప్రయత్నాలే చేస్తున్నాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఇప్పుడు గ్రామస్థాయిలో ఎన్నికయ్యే సర్పంచ్‌లే ప్రధాన పాత్ర పోషించాల్సి ఉంటుంది. అధికార కాంగ్రెస్‌పార్టీ మద్దతు కోసం క్షేత్రస్థాయిలో అభ్యర్థులు తమ స్థాయిల్లో అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకొనేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. కొత్తగా డీసీసీలుగా ఎన్నికైన నాయకులకు ఈ పంచాయితీ ఎన్నికలు సవాలుగా నిలుస్తున్నాయి. వారితో పాటు స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు సహా అందరూ తమకు అనుకూలురైన అభ్యర్థులకు మద్దతు ఇచ్చి గెలిపించుకోవాలని తాపత్రయపడుతున్నారు. సీపీఐ(ఎం) బలపరిచే అభ్యర్థులు ఒంటరిగా పోటీచేసి, సత్తా చాటేందుకు ఉత్సాహంగా ఉన్నారు. సీపీఐ బలపరిచే అభ్యర్థులు కూడా ఒంటరిగానే పోటీ చేస్తున్నారు. అయితే ఈ రెండుపార్టీలు బలపరిచే అభ్యర్థులు ఒకే గ్రామంలో పోటీచేయరాదని రాజకీయ నిర్ణయం తీసుకున్నారు. దీనితో వామపక్షపార్టీలు బలపరిచే అభ్యర్థుల విజయావకాశాలు మెరుగుపడుతున్నాయి. పంచాయతీ ఎన్నికల్లో అన్ని ప్రధాన పార్టీలు బీసీలకే తొలి ప్రాధాన్యత ఇస్తున్నాయి. జనరల్ స్థానాల్లోనూ బీసీలను పెద్దసంఖ్యలో నిలపాలని భావిస్తున్నాయి. పార్టీలతో సంబంధం లేకున్నా, రాజకీయ పార్టీలే దగ్గరుండి ఈ ఎన్నికలను శాసిస్తుండటం గమనార్హం. అలాగే సాధ్యమైనన్ని గ్రామాలను ఏకగ్రీవాలు చేసేందుకు పార్టీలు శాయశక్తులా కృషి చేస్తున్నాయి. కొన్ని చోట్ల సర్పంచ్ పదవుల ఏకగ్రీవానికి వేలంపాటలు కూడా నిర్వహిస్తుస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు.

బీఆర్ఎస్ హయాంలోనూ పంచాయతీల ఏకగ్రీవాలకు తొలి ప్రాధాన్యత ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా అదే తరహాలో ఎత్తుగడలు వేస్తోంది. మరోవైపు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) గ్రామీణంలో పోటీని ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. నామినేషన్ల దాఖలుకు శనివారం ఆఖరు రోజు. ఈ నేపథ్యంలో నామినేషన్లు పెద్దసంఖ్యలో దాఖలవుతాయని ఎస్ఈసీ భావిస్తున్నది. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు ఇచ్చే ఫ్రీ సింబల్స్‌ను శుక్రవారం ఎస్ఈసీ విడుదల చేసింది. పోటీలో ఉండే అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని కూడా ఖరారు చేసింది. ఈ ఎన్నికల్లో 'నోటా' కూడా ఉంటుందని ఎస్ఈసీ తెలిపింది. సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ఎన్నికల కోలాహలంతో గ్రామీణంలో సరికొత్త రాజకీయ ఉత్సాహం కనిపిస్తోంది.

## తెగని పంచాయితీలు - తెంపని పాలకులు

### న్యాయ చిక్కుల్లో దేవాదాయ భూములు
### అన్యాక్రాంత భూముల్లో బడాబాబుల హస్తం
### కౌంటర్లు దాఖలు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం
### దృష్టిసారించిన మంత్రి కొండా సురేఖ



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: దేవాదాయ భూములంటేనే తెగని పంచాయితీ.. తెంపని పాలకులు అన్న విధంగా తయారైంది. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా అన్యాక్రాంతమైన భూములను రక్షిస్తామంటూ చెప్పడం అలవాటుగా మారింది. కానీ ఆచరణలో మాత్రం పాలకులు అందుకు పూనుకోవడం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖ చొరవ తీసుకుని న్యాయ చిక్కుల్లో ఉన్న కొన్ని భూ సమస్యలపై దృష్టి పెట్టినా%\%ప్రభుత్వ న్యాయవాదులు, ఉన్నతాధికారులు కౌంటర్లు వేయడంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నట్టు మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. సకాలంలో కోర్టుకు హాజరుకాక పోవడం, సరైన ఆధారాలు సమర్పించక పోవడం, వెనువెంటనే ప్రతివాదులను ఎదుర్కొనేందుకు కౌంటర్లను దాఖలు చేయకపోవడం వంటి చేష్టలతో ఆ భూములు ఇంకా న్యాయ వివాదాల్లో మగ్గుతున్నాయి.

న్యాయ వివాదాల నుంచి 560 ఎకరాల భూమి విముక్తి

ఇటీవల కాలంలో మొత్తం 1,817 ఎకరాల భూములను వివిధ ధార్మిక సంస్థల ఆధీనంలోకి తీసుకున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఆ భూముల రక్షణ కోసం హోర్డింగులు, సైన్ బోర్డులు ఏర్పాటు చేశారు. తాజాగా మరో 560.23 ఎకరాల భూమి న్యాయపరమైన వివాదాలను ఎదుర్కొని విముక్తి చెందింది. ఆ భూముల్లో రెవెన్యూ, సర్వే శాఖల సహకారంతో సర్వే నిర్వహించింది. వాటికి సరిహద్దులు నిర్ణయించి, ఫెన్సింగ్ వేసేందుకు సిద్ధమవుతున్నది. దేవాలయ భూముల్లో సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నది. వ్యవసాయానికి ఉపయోగపడని ఖాళీ భూములను ఆదాయ వనరులుగా మార్చేందుకు ప్లాంట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అందులో భాగంగా 231.05 ఎకరాల దేవాదాయ భూమిని ఐదు జిల్లాల్లో గుర్తించి, వాటిని మహిళల స్వయం సహాయక సంఘాలకు లీజుకు ఇవ్వడం ద్వారా తెలంగాణ గ్రీన్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఈ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

దేవాదాయ భూములకు జియో-ట్యాగింగ్

దేవాదాయ భూముల డిజిటలైజేషన్, రక్షణే లక్ష్యంగా తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్స్ సెంటర్ (టీజీఆర్ఏసీ) సహకారంతో జియోగ్రాఫిక్ ఇన్‌ఫర్మేషన్ సిస్టమ్ (జీఐఎస్) ఆధారిత మ్యాపింగ్, ఇన్వెంటరీ ప్రక్రియను ప్రారంభించింది. ఇప్పటి వరకు మొత్తం 34,092 ఎకరాల దేవాదాయ భూములను జియో-ట్యాగ్ చేశారు. మరో 91,827.35 ఎకరాలమేర గుర్తింపు ప్రక్రియ కొనసాగుతున్నది. అన్యాక్రాంతమైన దేవాదాయ భూములను రక్షించేందుకు బాధితులను ఏ విధంగా శిక్షించాలి. ఏయే సెక్షన్లు ఉండాలనే విషయంలో దేవాదాయ శాఖ మేధోమథనం చేస్తోంది. ఇందుకు సంబంధించి 2002 నుంచి 2025 వరకు 1,500 కేసులు పెండింగులో ఉన్నాయి. అప్పటి నుంచి ఇప్పటివరకు 543 కోర్టు కేసులను డిస్పోజ్ చేసినట్టు ఆ శాఖకు నివేదిక ఇచ్చింది. దేవాదాయ శాఖకు సంబంధించిన కేసుల్లో రిట్ వేసిన దగ్గరి నుంచి కేసు పూర్తయ్యేవరకు ఏ విధమైన చర్యలు తీసుకోవాలనే దానిపై సర్కారు ఫోకస్ చేసింది. ఈ విషయంలో ట్రిబ్యునల్‌ను కూడా ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్టు తెలిసింది. దీనిపై అవసరమైతే ఆర్కియాలజీ డిపార్టుమెంట్ నుంచి వివరాలు సేకరించేందుకు ప్లాన్ చేస్తోంది. అందుకోసం ఒక నిపుణుల కమిటీని నియమించాలని భావిస్తోంది. దేవాదాయ భూములను కాపాడేందుకు ప్రభుత్వ అనుమతితో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆ శాఖ యోచిస్తున్నది.

వామపక్షాల పోరాటాలు

ఆ భూముల నుంచి సన్న, చిన్నకారు రైతులను బయటకు పంపించి%\%బడాబాబులు వాటిపైకి వచ్చి చేరుతున్నారు. చాలా వరకు దేవాదాయ భూములను రియల్ ఎస్టేట్ అడ్డాలుగా మారుస్తున్నారు. ఈ భూముల రక్షణ కోసం వామపక్షాలు దశాబ్ద కాలంగా అనేక ఉద్యమాలు చేస్తూ వస్తున్నాయి. వాటిని పేదలకు పంచాలని డిమాండ్ చేస్తున్నాయి. పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఆ భూములు పేదలకు దక్కకుండా పోతున్నాయి. ఈ క్రమంలో దేవాదాయ భూములు చాలా కాలంగా న్యాయ చిక్కుల్లో చిక్కుకున్నాయి.




"మీ నాయకత్వం, జ్ఞానం మరియు మార్గదర్శకత్వం మా అందరికీ ఎంతో విలువైనవి.
తహశీల్దార్ విశ్వంభర్ సర్ గరికి... పదవీ విరమణ శుభాకాంక్షలు....

# మాత శిశు మరణాలను అరికట్టేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా వైద్యాధికారులను ఆదేశించారు.



: సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మాత శిశు మరణాలను అరికట్టేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని, హై రిస్క్ కేసులను గుర్తించి మెరుగైన చికిత్స కోసం రిమ్స్ కు తరలించాలని అన్నారు. వైద్యుల సూచనల మేరకు బీపీ, షుగర్, రక్త, ఆఎంసి స్కానింగ్, ఇతర వైద్య పరీక్షలను సమయానుసారంగా నిర్వహించాలని, గర్భిణి, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా వారి ఆరోగ్య పరిస్థితి పై నిరంతరం ఆశాలు, ఏఎన్ఎంలు పర్యవేక్షించాలని ఆదేశించారు. రిమ్స్, బోథ్, ఉట్నూర్ ఆసుపత్రుల్లో అనీమియా రోగుల సౌకర్యార్థం FCM ఇంజక్షన్ అందుబాటులో ఉంచడం జరిగిందని అన్నారు. మారుమూల ప్రాంతాల్లోని గ్రామాల రోడ్లు బాగా లేవని అంబులెన్స్ సిబ్బంది, ఆశాలు తెలియజేయగా రోడ్డుకు సంబంధించిన మరమ్మతులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డెలివరీ అనంతరం కుటుంబ నియంత్రణ చికిత్సపై అవగాహన కల్పించి, నిర్వహించాలనీ అన్నారు. మరణించిన రోగుల ఆరోగ్య పరిస్థితిపై వారి కుటుంబ సభ్యులు వైద్యుల ద్వారా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సమావేశంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా,జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, వైద్యులు, ఎఎన్ఎం, ఆశాలు, 108 సిబ్బంది, , తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియ సాఫీగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి: గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఇచ్చోడ మండలం కోకస్ మన్నూర్, సిరికొండ గ్రామపంచాయతీ, ఇంద్రవెల్లి మండలం ముత్నూర్, ఉట్నూర్ మండలం పులిమడుగు గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను పరిశీలించి, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయాలని, అవసరమైన పత్రాలు, విధివిధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. రిటర్నింగ్ అధికారులతో మాట్లాడిన కలెక్టర్ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. మొదటి విడత నామినేషన్ల స్వీకరణ ఈ నెల 29వ తేదీ వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రతి రోజు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని, అధికారులు ఖచ్చితంగా సమయపాలన పాటించాలని సూచించారు. ఇందుకు సంబంధించిన రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం ఎన్నికల నేపథ్యంలో ఉట్నూర్ ఎక్స్ రోడ్ వద్ద విధులు నిర్వహిస్తున్న స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్ అధికారులను ఐటిడిఏ ఉట్నూర్ పీవో యువరాజ్ మర్మాట్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పటిష్ట పోలీస్ భద్రత ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. ఈ తనిఖీలలో తహసిల్దార్లు రమేష్, తుకారాం, ప్రవీణ్ కుమార్, ఎంపీడీవోలు నరేష్, రాయిస్ ఉ ల్లా, జీవన్ రెడ్డి, రామ్ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, రిటర్నింగ్ అధికారులు, బృంద సభ్యులు పాల్గొన్నారు.

# అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అవకాశం ఇస్తే గ్రామీణాభివృద్ధి మరింత బలపడుతుంది - ఆడే గజేందర్



సమావేశంలో మాట్లాడుతున్న ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ తాంసి మండలంలో జరిగిన కార్యకర్తల సమావేశానికి డిసిసిబి చైర్మన్ అడ్డి భోజరెడ్డి గారితో కలిసి హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అవకాశం ఇస్తే గ్రామీణాభివృద్ధి మరింత బలపడుతుందని ప్రతి గ్రామపంచాయతిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు కొనసాగుతుండటం, గ్రామాలంతా ఇందిరమ్మ సంబురాలతో మార్మోగుతున్నాయని తెలిపారు. అలాగే 200 యూనిట్ల ఉచిత కరెంట్, సన్న బియ్యం సరఫరా, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 లకే వంట గ్యాస్ సిలిండర్, కొత్త రేషన్ కార్డుల జారీతో పాటు గ్రామస్థాయిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయనిఆడే గజేందర్ తెలిపారు గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికైతే ప్రభుత్వం అందించే ?10 లక్షల నిధులతో పాటు, తనకు వచ్చే నిధుల్లోనూ కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థిని ఏకగ్రీవం చేస్తే ఆ పంచాయతీకి అదనంగా ?10 లక్షలు మంజూరు చేస్తానని ఆడే గజేందర్ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉపాధి కల్పించే కుల వృత్తులకు ప్రభుత్వం చేయూత

## మాజీ మంత్రి: తాటిపర్తి జీవన్ రెడ్డి.




సమావేశంలో మాట్లాడుతున్న జీవన్ రెడ్డి

సారంగాపూర్ అమృత్ తెలంగాణ నవంబర్ 28: సారంగాపూర్ మండల కేంద్రంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మీడియా సమావేశంలో పాల్గొన్నారు మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాన ఉపాధి మార్గం వృత్తి పనులు గీత కార్మికులు కానీ గొర్ల కాపరులు కానీ మత్స్య పరిశ్రమపై ఆధారపడి ఉన్నటువంటి గంగపుత్రులు ముదిరాజులు కానీ విశ్వబ్రాహ్మణులు కానీ రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తులను ప్రోత్సహింప చేయాలని భావనతోని సహకార సంఘాల ద్వారా గీచే వారిదే చెట్టు కల్లు దుకాణాలకు వేలం పద్ధతి లేకుండా గ్రామ పరిధిలో ఉండేటువంటి కల్లు దుకాణం ఆ గ్రామ గీత కార్మికులకే హక్కు కల్పింప చేయబడే విధంగా అలాగే మత్స్య పరిశ్రమకు సంబంధించి గంగపుత్రులు ముదిరాజులకు ఏ గ్రామ పరిధి అయిన ఆ గ్రామ పరిధి చెరువులు కుంటలపై ఆ గ్రామ పరిధిలో ఉండేటువంటి మత్స్య కార్మికులకు సహకార సంఘాలు ఏర్పాటు చేసి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వేలం లేకుండా చెరువులు కుంటల పై వారికే ఆధిపత్యం కల్పింప చేయడంతోని ఉపాధి ప్రోత్సహింప చేయడం జరుగుతుంది రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకించి మత్స్య పరిశ్రమ ప్రోత్సహింపచేయాలని చెరువులు కుంటలలో చేప నారు కూడా ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేస్తుంది మత్స్య పరిశ్రమ ప్రోత్సహింపచేయాలి తద్వారా మత్స్య పరిశ్రమపై ఆధారపడి ఉన్నటువంటి గంగపుత్రులు కానీ ముదిరాజులు కానీ వారి ఉపాధికి రక్షణగా ఉండాలి ప్రోత్సహింపచేయాలనే భావనతోని ప్రాధాన్యతతోనే ఈ కార్యక్రమాలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది చెరువులు కుంటలు తోని భూగర్భ జలాలు పెరిగి వస్తాయి భూగర్భ జలాలు పెరిగి రావడంతోని రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుదల కావడానికి తోడ్పడుతుంది అలాగే చెరువులు కుంటలు స్థానికంగా ఉండేటువంటి కార్మికులకు హక్కులు కల్పింప చేయడంతోనే గంగపుత్రులు ముదిరాజులు ఉపాధి పొందుతారు

ఇవి చెరువుల కుంటలు పరిరక్షింప చేయబడ్డప్పుడే సాధ్యమవుతుంది

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి గతంలో ఆక్రమణలకు గురి అయినటువంటి చెరువులను కుంటలను కూడా పునరుద్ధరింప చేయటంలో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో హైడ్రా అమలు చేస్తున్న విషయం మనం గమనిస్తున్నాం రాష్ట్ర అత్యున్నతమైన న్యాయస్థానం హైకోర్టు కూడా ప్రభుత్వానికి స్పష్టమైనటువంటి సూచనలు ఆదేశాలు జారీ చేసింది చెరువులు కుంటలు పరిరక్షణ ప్రభుత్వం ప్రధాన లక్ష్యంగా భావించాలి దానితోపాటు ప్రకృతి సంపదన కూడా కాపాడుకోవాలి ప్రకృతి సంపద కూడా ప్రధానం అవి కూడా ఆక్రమణకు గురి కాకుండా సూసించింది

# పదవీ విరమణ చేయబోతున్న జడ్పీ సీఈవో గోవింద్ ను సన్మానించిన అధికారులు.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి ఈ నెలాఖరుతో పదవీ విరమణ చేయబోతున్న జిల్లా పరిషత్ సీఈవో గోవింద్ ను పలువురు జిల్లా అధికారులు సన్మానించారు. శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు జెడ్పి సీఈఓ కు శాలువాలతో సన్మానించి, పూల మొక్కలను అందజేశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ, జెడ్పి సీఈవోగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. పదవి విరమణ అనంతరం తన జీవితం మొత్తం కుటుంబ సభ్యులతో కలిసి, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సిపిఓ జీవరత్నం, జిల్లా ఖజానా అధికారి సరోజ, సహా పలువురు జిల్లా అధికారులు, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను విరమింప చేసిన మాజీ జీ.విట్టల్ రెడ్డి ........



కుంటాల రైతుల దీక్షను విరమింప చేసిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా కుంటాల నవంబర్ 28 అమృత్ తెలంగాణ కుంటల మండల కేంద్రంలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న దీక్షా శిబిరానికి వెళ్లి రైతులతో మాట్లాడటం జరిగింది ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న వారికి దీక్షను విరమించండి మీరు ప్రస్తావించిన సమస్యలను తప్పకుండా ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతాను అని చెప్పటం జరిగింది. ఇదివరకే తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,తోలి చరవాణి ద్వారా మాట్లాడటం జరిగిందని ఈ విషయంపై త్వరలోనే నిర్ణయం తీసుకుని ప్రకటిస్తానని తెలపడం జరిగింది. రైతులు చేస్తున్న దీక్షను విరమింప చేసి రైతుల అందరితో కలిసి నిర్మల్ జిల్లా కలెక్టర్ దగ్గరికి వెళ్లి ఈ సమస్యలను వివరించడం జరిగింది కలెక్టర్ ఈ విషయాలను ప్రభుత్వంకు వివరిస్తానని చెప్పటం జరిగింది.

# భీంపూర్ మండలంలో కాంగ్రెస్ నాయకులతో ఆడే గజేందర్ సమావేశం



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ గెలుపు అందరి బాధ్యత, వ్యక్తిగత అభిప్రాయాలను పక్కనబెట్టి పార్టీ గెలుపుకోసం అందరూ కలిసి కట్టుగా పనిచేయాలి – బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ బీంపూర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ అభ్యర్థులు గెలిపించుకునేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు సమావేశంలో మాట్లాడిన ఆడే గజేందర్ గారు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. సర్పంచ్ అభ్యర్థులు గ్రామాల్లోని కార్యకర్తలందరిని సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలు చూపాలని సూచించారు గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికైతే ప్రభుత్వం అందించే ?10 లక్షల నిధులతో పాటు, తనకు వచ్చే నిధుల్లోనూ కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థిని ఏకగ్రీవం చేస్తే ఆ పంచాయతీకి అదనంగా ?10 లక్షలు మంజూరు చేస్తానని ఆడే గజేందర్ హామీ ఇచ్చారు "గెలుపు అందరి బాధ్యత. వ్యక్తిగత అభిప్రాయాలను పక్కనబెట్టి పార్టీ గెలుపుకోసం అందరూ కలిసి కట్టుగా పనిచేయాలి," అని ఆయన నేతలకు సూచించారు. సమావేశంలో మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అందరూ హాజరయ్యారు

# గ్రాండ్ గా కబడ్డీ ఎంపిక పోటీలు... పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్థులు




పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థులు



విద్యార్థులతో ఎస్సై గణేష్

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి నవంబర్ 28 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి నందు కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఎంపిక పోటీలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం రవీంద్ర కుమార్, అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గణేష్, హాజరై ప్రసంగించారు. క్రీడలు క్రీడాకారుల మానసిక శారీరక ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడతాయని, కావున గ్రామీణ ప్రాంతంలో ఎంతో ప్రాచీనం పొందిన కబడ్డీ పోటీలలో క్రీడాకారులు జిల్లా స్థాయిలో ఎంపికై రాష్ట్ర మరియు జాతీయస్థాయి క్రీడాకారులుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. క్రీడల వల్ల ఆరోగ్యమే కాకుండా ఎందరో మందికి ఉద్యోగ అవకాశాలు కూడా లభించే అవకాశం ఉందని కాబట్టి గ్రామీణ స్థాయి విద్యార్థులు క్రీడల్లో రాణించి వారి జీవితాలలో వెలుగులు నింపుకోవాలని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా సుమారు 200 మంది కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు. అందులోనుండి జూనియర్ కబడ్డీ మరియు సీనియర్ కబడ్డీకి బాలబాలికల జట్లను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ అసోసియేషన్ సెక్రటరీ బరుకుంట సునీల్, తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు దర్శనం దేవేందర్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు అంబాజీ నాయక్, సత్తయ్య, భూమన్న, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్, ప్రేమలత, రాము , బుచ్చి రామారావు, సునీల్, ప్రవీణ్, అఖిల, ఆకాష్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సహస్ర లింగాల దేవాలయంలో వైభవంగా కాలభైర స్వామి వారికి పంచామృతాభిషేకాలు అభిషేకం ప్రత్యేక పూజలు





జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 28: జగిత్యాల రూరల్ పొలాస గ్రామంలోని సహస్ర లింగాల దేవాలయంలో శుక్రవారం వైభవంగా కాలభైర స్వామి వారికి పంచామృతాభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అష్టమి తిథి పరవదినాన్ని పురస్కరించుకొని వైభవంగా కాలభైర స్వామి వారికి పంచామృతాభిషేకాలు అలాగే గురుదత్త నారాతోత్సవ సందర్భంగా దత్తాత్రేయ స్వామి వారికి. పంచామృతాభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలభైర స్వామి వారికి నిమ్మకాయల దండతో స్వామివారిని అలంకరించి మంగళహారతులను సమర్పించారు. విచ్చేసిన భక్తులు పాల్గొని స్వామివారికి గుమ్మడికాయ పైన దీపాలను వెలిగించి స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు అనంతరం భక్తులకు తీర్థప్రసాలను అందజేసి ఆశీర్వాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు నలమాసు గంగాధర్, ఆలయ కమిటీ సభ్యులు ప్రముఖులు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు

# జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తా

## పాత్రికేయుడు షఫీ కి 50,000 ఆర్థిక సాయం అందించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 28: జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తానని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు, ఐ న్యూస్ రిపోర్టర్ మహ్మద్ షఫీ అనారోగ్యానికి గురై హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా మంత్రి లక్ష్మణ్ కుమార్ షఫీ చికిత్స కోసం రూ. 50,000 ఆర్థిక సాయం అందజేశారు. శుక్రవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్థిక సహాయాన్ని అందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తాను రాజకీయంగా ఎదగడానికి కారణమైన పాత్రికేయ మిత్రులను ఎప్పుడు మరిచిపోనని అన్నారు. తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగిత్యాల పాత్రికేయులు తనకు ఎన్నో విధాల సహకరించారని గుర్తు చేశారు. పాత్రికేయులకు ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పాత్రికేయుడు షఫీ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని తాను వ్యక్తిగతంగా ఆసుపత్రికి వెళ్లి యజమాన్యంతో మాట్లాడి త్వరగా శస్త్ర చికిత్స జరిగేలా చూడడం జరిగిందన్నారు. ఆసుపత్రి బిల్లు ను కూడా సాధ్యమైనంత మేరకు తగ్గించే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. షఫీ కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని తాను రు. 50 వేలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. తాను కిందిస్థాయి నుండి ఎదిగిన వ్యక్తినని, పాత్రికేయుల సాధక బాధకాలు తనకు తెలుసునన్నారు. పాత్రికేయులకు ఎలాంటి సమస్య వచ్చినా వాటిని పరిష్కరించడంలో ముందుంటానని మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. అక్రిడేషన్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డుల విషయంలో సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశంతో మంత్రిగా ఎదిగానని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానన్నారు. జగిత్యాల ఎస్సీ హాస్టల్ విద్యార్థి హిమేష్ చంద్ర ప్రమాదవశాత్తు పిడుగుపాటుకు గురి కాగా తాను వ్యక్తిగతంగా చొరవ తీసుకొని విద్యార్థి కుటుంబానికి ఒక్క పైసా



కూడా ఖర్చు కాకుండా రూ. 18 లక్షలు ఆసుపత్రి బిల్లు తన మంత్రిత్వ శాఖ ద్వారా చెల్లించినట్లు తెలిపారు. షఫీ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ప్రత్యేక శ్రద్ధ చూపి ఆర్థిక సాయం అందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ కు పాత్రికేయుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ సీనియర్ పాత్రికేయులు పిఎస్ రంగారావు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి, జిల్లా యూనియన్ నాయకులు గడ్డల హరికృష్ణ, హైదర్, సిరిసిల్ల వేణుగోపాల్, నరేష్, రాజిరెడ్డి, పవిత్ర, సీనియర్ పాత్రికేయులు టీవీ సూర్యం, మల్లారెడ్డి, అంజయ్య, మదన్మోహన్, ప్రదీప్, వంశీ, రాజేష్, నారాయణరెడ్డి, మారుతి, లక్ష్మణ్, సామ మహేష్, సట్ట శ్రీనివాస్ ఫజల్, ఇక్రమోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామానికి ఈ 10,పనులు చేస్తాం అని బాండ్ పేపర్ రాసి ఇచ్చిన వారికే మద్దతు.

## బీరు,బిర్యాని,డబ్బులు,మాకు వద్దు, ఊరు అభివృద్దే మాకు ముద్దు.
## ఎర్దండి మాజీ ఉప సర్పంచ్ బట్టు రాజ శేఖర్ డిమాండ్.

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ నవంబర్ 28: ఎన్నికల సందడి మొదలైన వేళ సర్పంచులుగా గెలవడానికి గ్రామాల్లో పలు విధాల ప్రయత్నాలు కొనసాగుతున్నాయి అదే క్రమంలో మండలం లోని ఎర్దండి గ్రామ మాజీ ఉపసర్పంచ్ బట్టు రాజ శేఖర్ ఊరు కోసం కొన్ని డిమాండ్లు పెట్టీ అవి చేస్తాం అని బాండ్ పేపర్ రాసి ఇచ్చిన వారికే మద్దతు అంటూ ఊరిలో ఒక కొత్త ఆలోచనే రేకెత్తించాడు, బీరు,బిర్యాని,డబ్బులు వద్దు అని మా పది డిమాండ్లు చేస్తాం అని బాండ్ పేపర్ రాసి ఇచ్చిన వారికే మా ఊరు మద్దతు ఉంటుంది అని సోషల్ మీడియా ద్వారా వినూత్న ఆలోచన కల్పించారు,దీనికి ఊరు మద్దతు కూడా లభిస్తోంది. గ్రామ ప్రజలు కూడా మాజీ ఉప సర్పంచ్ కు ఊరు మొత్తం మద్దతు తెలుపుతుంది. ఎర్దండి యువకులకు కూడా ఆలోచించండి అని యువతీయువకుల్లారా దయచేసి ఆలోచించండి అంటూ ఒక వినూత్న రీతిలో సోషల్ మీడియా ద్వారా డిమాండ్. ఓటు కోసం అడగాల్సింది బీరు,బిర్యానీ,దావతులు,డబ్బులు కాదు భవిష్యత్తులో చేసేపనులపై ముందుగానే ప్రణాళిక సిద్ధంచేసి బాండ్ పేపర్ ఇవ్వమని అడుగుదాం అని యువకులకు పిలుపునిచ్చారు.

పోటీ చేసే నాయకుల్లారా...

ఓటుకోసం మీరుఇవ్వాల్సింది పదిసంఘాలను కలిపి దావతులు, మహిళాసంఘాలకు డబ్బులు కాదు

భవిష్యత్తులో మీరు ఏంచేస్తారు? ఏఏపనులను చేయబోతున్నారు అనే విషయాలపై గ్రామస్తులకు,మా యువకులకు భరోసాపేపర్ ఇవ్వండి అంటూ డిమాండ్ చేశారు.

అంతిమలక్ష్యం ఎర్దండి ఆదర్శగ్రామం

ఎవరం చేసిన అంతిమ లక్ష్యం మన ఎర్దండి గ్రామ అభివృద్ధి కోసమే అని

మీరు చేస్తా అంటే మీకు సహకరించేందుకు సిద్ధం, కానీ మా పది డిమాండ్లు చేస్తాం అని బాండ్ పేపర్ రాసి ఇవ్వాలని, మీరుచేయకపోతే చేసే వారికి మద్దతు ఇవ్వాలనే నిర్ణయం మీకేవదిలేస్తున్నా! ఊరు కోసం ఆలోచించండి అని డిమాండ్ చేశాడు.

10,డిమాండ్లు:

1, గ్రామానికి ప్రత్యేక అంబులెన్స్. 2,పిల్లలకు ఆట స్థలం,3, ప్రభుత్వ పాఠశాల



మాజీ ఉప సర్పంచ్ బట్టు రాజ శేఖర్

పూర్వ వైభవం,4, ఇంటికే రేషన్ బియ్యం. 5,మహిళ సేవా కేంద్రం. 6,విద్యార్థులకు ప్రతి వారం మోటివేషనల్ క్లాసులు,నృత్యం, కరాటే. 7,గ్రామ దేవతల సంరక్షణ,జాతరలు. 8, గుట్ట భూమి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి. 9, పుట్టినూరు పట్టుచీర. 10.గోదావరి ఒక పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దడం. ఈ డిమాండ్లు చేయడానికి ఎవరైనా ముందుకు వస్తారా? అనేది వేచి చూడాలి.

# అర్ధరాత్రి వరకు దుకాణ వ్యాపార సముదాయాలు తెరిచి ఉంచరాదు.

**శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగానే సూచనలు.**
**పదేపదే నిబంధనలో ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవు.**
**రాత్రి 11 తర్వాత అత్యవసర సేవలు తప్ప, వ్యాపార సముదాయాలు మూసివేయాలి.**
**పోలీసు విధులను ఆటంకపరచిన వ్యక్తిపై కేసు, అరెస్టు, రిమాండ్.**
**వన్ టౌన్ సిఐ బి సునీల్ కుమార్**
**నిందితుడు షేక్ హబీబ్ s/o షేక్ ముస్తఫా, మహాలక్ష్మి వాడ, ఆదిలాబాద్.**


అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ రాత్రి విధులు నిర్వర్తిస్తున్న సమయంలో రాత్రి 10:30 గంటల కు ఆదిలాబాద్ డైట్ కళాశాల వద్ద ఏర్పాటుచేసిన ఫాస్ట్ ఫుడ్ సెంటర్ వద్ద ఒక వ్యక్తి షేక్ హబీబ్ s/o షేక్ ముస్తఫా, మహాలక్ష్మి వడ, అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. విధులకు ఆటంకపరిచిన, పోలీసుల గౌరవ ప్రతిష్టలకు భంగం కలిగించే వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాత్రి 11 గంటల తర్వాత అత్యవసర సేవలు తప్ప మిగిలిన వ్యాపార సముదాయాలు మూసివేయాలని ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్ తెలిపారు. ఇదివరకే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ గారి సూచనల మేరకు జిల్లాలో అర్ధరాత్రి వరకు వ్యాపార సముదాయాలు తెరిచి ఉంచరాదని, శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున, ప్రజల గుమిగూడి ఉంటూ, అనవసరంగా రోడ్లపై తిరుగుతూ, అనవసరంగా టీ స్టాల్, హొటల్ల లో అనవసరంగా గుంపులు గుంపులుగా మాట్లాడుతూ ఉండడం, క్షణికావేశంలో మిత్రులందరికీ మాట మాట పెరిగి లేదా వ్యాపార సముదాయాల యజమానులతో నేరాలకు పాల్పడే అవకాశాలు ఉన్నందున ముందస్తు చర్యలో భాగంగా ప్రజల రక్షణ భద్రత సురక్షతకై ఇలాంటి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలో నిబంధనలు ఉల్లంఘించిన పలువురు వ్యాపార సముదాయాలను పిలిపించి వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో నిబంధనలో ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు.




# ఇప్పట్లో పెళ్లి ముహూర్తాలు లేనట్టే.

## 3 నెలల వరకూ మంచి ముహూర్తాలే లేవంటున్న పండితులు.

జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 28: పెళ్లి చేసుకోవాలనుకునే జంటలకు, గృహప్రవేశాలు, ఇతర శుభకార్యాలు చేపట్టే వారికి ముహూర్తాల కష్టాలు మొదలయ్యాయి. దాదాపు 3 నెలల వరకూ మంచి ముహూర్తాలే లేవంటున్నారు పండితులు. ఇందుకు కారణం శుక్ర మూఢమే. 2026 ఫిబ్రవరి 18 వరకూ మంచి రోజుల కోసం వేచి చూడాల్సిందేనని చెప్తున్నారు. మార్గశిర శుద్ధ షష్ఠి నుంచి మాఘ మాసం బహుళ అమావాస్య వరకు.. అంటే నవంబర్ 26 నుంచి ఫిబ్రవరి 17 వరకూ 83 రోజులపాటు మౌఢ్యమి ఉంటుందని, అప్పటి వరకూ శుభ ముహూర్తాలు లేవని పేర్కొన్నారు. గురు, శుక్ర గ్రహాలు సూర్యుడికి దగ్గరగా వచ్చే కాలాన్ని మూఢంగా పరిగణిస్తారు. ఈ



సమయంలో రెండు గ్రహాలు బలంగా ఉండవని, అందుకే వివాహం, నూతన గృహప్రవేశం, విగ్రహ ప్రతిష్ఠలు వంటి కార్యక్రమాలు నిర్వహించరు. కాగా.. తప్పనిసరిగా చేసే పనులు, నిత్యకర్మలకు మూఢమి వర్తించదు. ప్రతి సంవత్సరం మాఘమాసంలో పెళ్లి ముహూర్తాలు ఎక్కువగా ఉండేవి. ఫంక్షన్ హాళ్లు, కమ్యూనిటీ హాల్స్ ఏవీ ఖాళీ ఉండేవి కాదు. కానీ ఈసారి మాఘమాసంలో మూఢమి ఉండటంతో పెళ్లి ముహూర్తాలు కూడా లేక బుకింగ్స్ లేవని ఫంక్షన్ హాళ్ల నిర్వాహకులు వాపోతున్నారు. పెళ్లి ముహూర్తం కోసం మూడు నెలలు ఆగాలి.

# ఉద్యోగం పేరుతో మోసం చేసిన ఇద్దరిపై కేసు ఒకరి అరెస్ట్, రిమాండ్ తరలింపు

**మహారాష్ట్ర సింగరేణి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని మోసం.**
**బాధితుని వద్ద నుండి రెండు లక్షలు వసూలు చేసిన నిందితులు.**
**టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు**
**నిందితుల వివరాలు**
**1) ప్రశాంత్ జవాడే, గుగ్గుస్, మహారాష్ట్ర .**
**2) ఈర్ల రాజేష్,గుగ్గుస్, మహారాష్ట్ర .**

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ బాధితుడు ఆదిలాబాద్ పట్టణానికి చెందిన బాలేరావ్ గౌతం అనే వ్యక్తి తన దూరపు బంధువైన ప్రశాంత జవాడే అనే వ్యక్తికి తన కుటుంబ సభ్యులకు మహారాష్ట్ర సింగరేణి నందు ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి వారి వద్ద నుండి విడతల వారీగా గత సంవత్సరం నుండి రెండు లక్షల రూపాయలను తీసుకొని మోసం చేశాడని ఫిర్యాదుతో ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు ఆదిలాబాద్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు తెలిపారు. నిందితుడికి రెండు లక్షలు ఇవ్వగా ఈరోజు స్థానిక బస్టాండ్ ప్రాంగణం నందు ప్రశాంత్ జవాడే అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాలకు బ్రోకర్లను, మధ్య వర్తులను నమ్మకోవద్దని సూచించారు. కష్టపడి ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించాలని తెలిపారు. ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసే మాటల నమ్మవద్దని, నిర్భయంగా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. ఉద్యోగాల పేరుతో మోసం చేసే వారి పై కఠిన చర్యలతో జిల్లా పోలీసు యంత్రంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాలతో చట్ట ప్రకారం వ్యవహరిస్తుందని తెలిపారు.




# వెంటనే కొత్త టెండర్లను పిలిచి కార్మికులకు కనీసం 26 వేయిల వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ చేస్తూ కార్మికులతో కలిసి రిమ్స్ డైరెక్టర్ కు నోటిస్ ను అందిందిన సిర్ర దేవ AITUC తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ / వర్కర్స్ యూనియన్ అధ్యక్షకార్యదర్శులు డొంగ్రే చందు, కన్నల లక్ష్మీ, ల ఆధ్వర్యంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ కి నోటీస్ ఇచ్చే కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో AITUC జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ ముఖ్యతిథిగా పాల్గొని రిమ్స్ డైరెక్టర్ తో తమరి పరిధిలో పెండింగ్ లో ఉన్న ఒక నెల వేతనం 4 నెలల PF-ESI వెంటనే కార్మికుల ఖాతాలో రేపటి లోగ జమ చేసి కార్మికులకు ఇబ్బందులు జరగకుండా వచ్చే నెల 02 తారీకు లోపు ఐహెచ్ఎఫ్ఎంఎన్ ద్వారా కొత్త టెండార్లను పిలిచి రిమ్స్ మరియు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో పని చేస్తున్న శానిటేషన్ పేసెంట్ కేర్ సెక్యూరిటీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం



కనీసం 26వేయిల వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకొవలన్నారు మీ ద్వారా ప్రభుత్వన్ని కోరుతున్నామన్నారు అలాగే AITUC గా గతంలో తమరికి ఇచ్చిన వినతిపత్రాల విదంగానే ఖాళీగా ఉన్న లెగ్యులర్ ఆయా పోస్టులలో పేసెంట్ కేర్ కార్మికులకు ప్రమోషన్లు ఇచ్చి సీనియర్ శానిటేషన్ కార్మికులందరికి పేసెంట్ కేర్ ప్రమోషన్ లు ఇవ్వాలన్నరు లేని పక్షంలో కార్మికులందరు వచ్చే నెల 02/12/2025 మంగళవారం నుండి రోజు ఒక గంట సెపు నిరసన కార్యక్రమం చేపట్టి 05/12/2025 రోజు హైదరాబాద్ కోఠి లోని మెడికల్ / హెల్త్ డిపార్ట్మెంట్ కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో పని చేస్తున్న కార్మికులందరు విధులు బహిష్కరించి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టాడని సిద్ధంగా ఉన్నారని తెలియపరిచారు. ఈ కార్యక్రమం లో యూనియన్ రిమ్స్ బ్రాంచ్ అధ్యక్షాకార్యదర్శులు G. సంగీత, MD ఖాసీం, నాయకులు రాజేందర్ సింగ్, శ్రీను, పద్మ, కృపకర్, ఆరీఫ్, రాణి, అలీం, సైఫ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వినియోగం, వాటి దుష్ప్రభావాలపై అవగాహన

సారంగాపూర్ : అమృత్ తెలంగాణ: మండలంలోని చించోలి (బి) ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు మాదక ద్రవ్యాల (డ్రగ్స్) వినియోగం, వాటి దుష్ప్రభావాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, గెస్ట్ స్పీకర్ గా విచ్చేసిన ప్రముఖ ఇంపాక్ట్ ట్రైనర్ "తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో" సభ్యులు కొట్టూరి శ్రీకాంత్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. డ్రగ్స్ అంటే ఏమిటి? అవి సమాజంలో ఎలా సరఫరా అవుతున్నాయి? వాటి బారిన పడితే శారీరకంగా, మానసికంగా ఎలాంటి అనర్థాలు జరుగుతాయి? అనే విషయాలను విద్యార్థులకు సోదాహరణంగా వివరించారు. యువత మత్తుకు బానిసలైతే కుటుంబాలు, సమాజం ఎలా దెబ్బతింటుందో వివరిస్తూ, వాటిని అరికట్టే మార్గాలను తెలియజేశారు. అనంతరం విద్యార్థుల




చేత మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడ్లూరి మునిందర్ రాజు, పాఠశాల ఉపాధ్యాయులు సునీత, అన్నపూర్ణ, మహేశ్వర్, రవిరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే కృషి మరువలేనిది

మిడ్జిల్ :అమృత్ తెలంగాణ: సమాజంలో కులపరమైన వివేక్షను, అన్యాయాలను, రూపుమాపడానికి తన జీవితాన్నే ధార పోసిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు దేవయ్య, కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతయ్యలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనాల్లో జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అజ్ఞానం అనే చీకట్లో మగ్గుతున్న అనగారిన వర్గాల మహిళలకు చదువు నేర్పించిన మహోన్నత జ్యోతిరావు పూలే అని కొనియాడారు. దేశంలో సమాజం కుల వ్యవస్థ, లింగ వివక్షతో



బంధించబడిన సమయంలో ఆయన ధైర్యంగా సంఖ్యలను ఛేదించడానికి ఎంతో కృషి చేశారని చెప్పారు. భారతదేశంలోనే బాలికల కోసం మొట్టమొదటి పాఠశాలను స్థాపించి తన భార్య సావిత్రిబాయిని చదువు నేర్పించి మొదటి మహిళా టీచర్లు చేసిన ఘనత జ్యోతిరావు పూలేకే దక్కిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు బాలయ్య, రాజేశ్వర్ ఎడ్ల శంకర్ ముదిరాజ్, బుచ్చయ్య, జహీర్, రహీం, సురేందర్ గౌడ్, ఖలీల్, కలశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో నష్టపోయిన రైతును పరామర్శించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



నష్టపోయిన రైతులు పరామర్శించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ పొచ్చెర గ్రామ రైతు కుమ్మరి సురేష్ పత్తి ఆరబెట్టే సమయంలో ప్రమాదవశాత్తు నిప్పు అంటుకోవడంతో దాదాపు 30 క్వింటల్ల పత్తి కాలిపోవడం జరిగింది. నేడు తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి వారిని పరామర్శించి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకోవడంతో పాటు కొంత ఆర్థిక సహాయాన్ని శ్రీకాంత్ రెడ్డి గారు బాధితుడికి అందజేయడం జరిగింది. వారి వెంట కాంగ్రెస్ నాయకులు నలిమేలా నవీన్ రెడ్డి, సురుకుంటి హరిష్ రెడ్డి, అడ్డి అశోక్ రెడ్డి , కే దామోదర రెడ్డి, అలాల్ అశోక్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ ను పరామర్శించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అదిలాబాద్ డిసిసి అధ్యక్షుని పరామర్శించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ గుడిహత్నూర్: ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ పెద్దనాన్న కొడుకు గంగాసింగ్ గురువారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య శుక్రవారం తోషం తాండాలోని వారి నివాసానికి వెళ్లి నరేష్ జాదవ్‌తో పాటు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మల్లేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు నలిమెల నవీన్ రెడ్డీ, గిమ్మ సంతోష్,దేర కృష్ణ రెడ్డి, రాంరెడ్డి,మాజీ కౌన్సిలర్ రషీద్,ఖలీద్, నరేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబాపూలే




వనపర్తి అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబాపూలే అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి, అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబాపూలే 135వ వర్ధంతి సీపీఐ(ఎం) కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం డి. జబ్బార్ పాల్గొని ప్రసంగించారు. జ్యోతిబాపూలే 1827 ఏప్రిల్ 11న జన్మించారని, 1890 నవంబర్ 28న మరణించారని అన్నారు. ఆయన 1848 లోనే మహిళలకు విద్యా నిషేధమైన కాలంలో జ్యోతిబాపూలే అతని భార్య సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పి భారతదేశం లోనే మొట్టమొదటి చదువుల తల్లిగా ఆమెకు చదువు నేర్పారన్నారు. ఆ కాలంలో ఆమె చదువు చెప్పడానికి వెళ్తుంటే బ్రాహ్మణులు పేడ చల్లడం ఆమెపై అనేక రకాలుగా హింసించారన్నారు. అయినా అన్నింటిని తట్టుకొని చదువు నేర్పారని, చివరికి జ్యోతిబాపూలే తండ్రికి కుమారున్ని ఇంట్లో ఉ%శీ%చ్చుకోవద్దని ఒత్తిడి చేసి కుమారుని, కోడల్ని ఉండకుండా బయటికి పంపేలా ప్రయత్నం చేశారన్నారు. అయినా అదరక బెదరక జ్యోతిబాపూలే అనేక పాఠశాలలను ప్రారంభించి మహిళలకు చదువు నేర్పించిన వ్యక్తి అని అన్నారు. అట్టడుగు వర్గాల ఆశ జ్యోతిగా జ్యోతిబాపూలే నిలిచారని, అందుకే అంబేద్కర్ అంతటి మహా మేధావికే గురు స్థానంలో నిలువగలిగాడని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా అందరికీ చదువుకునే హక్కును ప్రసాదించటం పూలే ఆచరణకు కొనసాగింపుగానే చూడాలన్నారు. జ్యోతిబాపూలే తదనంతర కాలంలో అంబేద్కర్ రూపంలో చాలా సమర్థవంతంగా కొనసాగిందన్నారు. ఆస్ఫూర్తి ఆనాటిదే కాదని, ఈనాటికీ కొనసాగుతూనే ఉందని, ఉంటుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. రాజు, జిల్లా కమిటీ సభ్యులు పరమేశ్వర చారి, సీపీఐ(ఎం) నాయకులు ఉమా, నిక్సన్, బాలరాజు గౌడు తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఏక్యూ ప్రకారమే ధాన్యం కొనుగోలు

వనపర్తి :అమృత్ తెలంగాణ: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఫెయిర్ యావరేజ్ క్వాలిటీ (ఎఫ్.ఏ.క్యూ ) నిబంధనల ప్రకారం మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. పానుగల్ మండల పరిధిలోని ఐకెపి వరి కొనుగోలు కేంద్రం, వ్యవసాయ మార్కెట్ కమిటీ గోడౌన్ ను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎఫ్.ఏ.క్యూ నిబంధనల ప్రకారం మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. అన్ని రిజిస్టర్లను సరిగా నిర్వహించాలని, కొనుగోలులో ముందుగా వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే, ట్యాగ్ చేయబడిన మిల్లుకు తరలించాలని ఆదేశించారు. ఆ తర్వాత, కొత్తపేట గోడౌన్‌కు వెళ్లి, సీఎంఆర్ కింద మిల్లుల నుంచి డెలివరీ అయిన బియ్యం నిల్వలను పరిశీలించారు. నాణ్యత, నిల్వ విధానాలపై అధికారులకు సూచనలు చేశారు. అంతకుముందు, పానుగల్లు మార్కెట్ కమిటీ (%ూవీజ%) గోడౌన్‌ను సందర్శించి, కొత్తగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేయడానికి అందుబాటులో ఉన్న ఖాళీ స్థలం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ తో పాటు, పానుగల్ తహసీల్దార్, జిల్లా పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, డి ఎం జగన్ మోహన్, పాల్గొన్నారు.

## జిల్లా ఎన్నికల అబ్జర్వర్లుగా మల్లయ్య, శ్రీనివాసులు నియామకం

వనపర్తి :అమృత్ తెలంగాణ: జిల్లాలో గ్రామ పంచాయతి ఎన్నికల అబ్జర్వర్లు గా మల్లయ్య బట్టు, శ్రీనివాసులను ప్రభుత్వం నియమించింది. వనపర్తి జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా, సవ్యంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లయ్య బట్టు ను కేటాయించింది. ఎన్నికల సందర్భంగా ఏవైనా ఫిర్యాదులు ఉంటే అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు ఎవరైనా 9110526278 కు సమాచారం ఇవ్వవచ్చని వనపర్తి జిల్లా సాధారణ పరిశీలకులు తెలిపారు. అలాగే జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులుగా నాగర్ కర్నూల్ జిల్లా ఆడిట్ ఆఫీసర్ యం. శ్రీనివాసులు ఫోన్ నెంబర్ 8712475079 ను కేటాయించింది. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ.. జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణములో ఎలాంటి ప్రలోభాలకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు, ఎన్నికల సిబ్బంది అలసత్వానికి తావు లేకుండా కృషి చేయాలని సూచించారు.

## చీరందంలో రెజీనా క్లీన్ అండ్ గ్రీన్!



అయితే రెజీనా చీర ధరించడానికి ఇక్కడో ప్రత్యేకత ఉంది. బీచ్ లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా బీచ్ లో ఉన్న చెత్తా చెదారం చేతికి గ్లౌవ్స్ వేసుకుని క్లీన్ చేస్తోంది. చెన్నై బ్యూటీ రెజీనా షెడ్యూల్ ఎంత బిజీగా ఉందో తెలిస్తే స్టన్ అవ్వాల్సిందే. జయాపజయాలతో సంబంధం లేకుండా అమ్మడు సినిమాలు చేస్తోంది. గతేడాది మూడు రిలీజ్ లతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. అంతకు ముందు ఏడాది నాలుగు రిలీజ్ లతో థియేటర్లో కనిపించింది. మరి ఇందులో విజయాలు ఎన్ని అంటే బూతద్దం పెట్టి వెతికినా ఒక్క విజయం కూడా కనిపించదు. మరి 2024 లో పరిస్థితి ఏంటి? అంటే ఆ రెండు సంవత్సరాలను మించి సినిమాలు చేస్తోంది. మరో క్రేజీ కాంబో షురూ ప్రస్తుతం ఆరు సినిమాలు చేతిలో ఉన్నాయి. తమిళ్..హిందీలో కలిపి అన్ని సినిమాలకు కమిట్ అయింది. అయితే వీటిలో 'ఉత్సవం' అనే తెలుగు సినిమా ఒకటి ఉంది. కానీ ఇది డిలే అవుతోన్న ప్రాజెక్ట్. దాంతో సంబంధం లేకుండా రెజీనా మిగతా సినిమాలతో బిజీగా ఉంది. దాదాపు 17 ఏళ్లగా ఇండస్ట్రీలో ఇలా జర్నీ కొనసాగించడం అంటే చిన్న విషయం కాదు. సక్సెస్ లుంటే తప్ప అవకాశాలు రాని రోజుల్లో రెజీనా మాత్రం అందుకు భిన్నంగా సినిమా అవకాశాలు అందుకుంటుంది.

## జాన్వీ.. ఇప్పుడే అసలు గేమ్ మొదలైంది..


సెకండ్ మూవీగా ఫీ మేల్ ఒరియాంటెడ్ కథతో రియల్ లైఫ్ ఎయిర్ ఫైటర్ గుంజన్ సక్సేనా బయోపిక్ లో జాన్వీ కపూర్ నటించింది అతిలోక సుందరి శ్రీదేవి వారసురాలిగా బాలీవుడ్ లోకి అడుగుపెట్టిన అందాల భామ జాన్వీ కపూర్. మొదట్లోనే ఆమెకు బ్యాక్ గ్రౌండ్ ద్వారా మంచి అవకాశాలు వచ్చాయి. తండ్రి బోణి కపూర్ కూడా బాలీవుడ్ బడా నిర్మాత కావడంతో జాన్వీ కపూర్ కి కరణ్ జోహార్ ధర్మ ప్రొడక్షన్ లో మొదటి అవకాశం వచ్చింది. సైరత్ రీమేక్ ధఢక్ తో ఆమె హీరోయిన్ గా అడుగుపెట్టి సూపర్ హిట్ అందుకుంది. సెకండ్ మూవీగా ఫీమేల్ ఒరియాంటెడ్ కథతో రియల్ లైఫ్ ఎయిర్ ఫైటర్ గుంజన్ సక్సేనా బయోపిక్ లో జాన్వీ కపూర్ నటించింది. ఆ మూవీ పర్వాలేదనే టాక్ తెచ్చుకుంది. తరువాత ఈ బ్యూటీ చేసిన సినిమాలు ఏవీ కూడా ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. అవన్నీ కూడా బోనీ కపూర్ నిర్మించినవే కావడం విశేషం. కూతురు కెరీర్ కోసం బోణి కపూర్ చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఆ సినిమా పడుంటే..! అయితే కూతురుని బూలీవుడ్ లో నిలబెట్టడానికి బోనీ కపూర్ చేసిన ప్రయత్నాలు పెద్దగా సక్సెస్ కాలేదు. ఆ సినిమాలు ఆమెకి ఆశించిన స్థాయిలో



గుర్తింపు తీసుకురాలేదు. అయితే తెలుగులో ఊహించని విధంగా దేవర మూవీలో జూనియర్ ఎన్టీఆర్ కి జోడీగా నటించే అవకాశం ఈ అమ్మడు సొంతం చేసుకుంది. పాన్ ఇండియా లెవల్ లో ఈ మూవీ తెరకెక్కుతోంది. దసరాకి ప్రేక్షకుల ముందుకి రానుంది. మూవీపైన భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. ఇప్పుడు రామ్ చరణ్ కి జోడీగా 16లో జాన్వీ కపూర్ హీరోయిన్ గా ఖరారు అయ్యింది. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఈ మూవీ సిద్ధం అవుతోంది. తాజాగా ఓపెనింగ్ కార్యక్రమం జరిగింది. పాన్ ఇండియా లెవల్ లో భారీ బడ్జెట్ తోనే ఈ మూవీ తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. ఇన్ని రోజులు బాలీవుడ్ లో ఎన్ని సినిమాలు చేసిన జాన్వీ కపూర్ కి ఆశించిన గుర్తింపు రాలేదు.

## డబుల్ ఇస్మార్ట్ రెమ్యునరేషన్.. ఇది అసలు మ్యాటర్


ప్రస్తుతం పూరి జగన్నాథ్ దర్శకత్వంలో పాన్ ఇండియా రేంజ్ లో డబుల్ ఇస్మార్ట్ మూవీ రామ్ పోతినేని చేస్తున్నాడు. టాలీవుడ్ లో ఎనర్జిటిక్ హీరోగా తనకంటూ ప్రత్యేకమైన బ్రాండ్ క్రియేట్ చేసుకున్న నటుడు రామ్ పోతినేని. ఈ జెనరేషన్ యువ హీరోలలో స్టైలిష్ లుక్ తో అమ్మాయిల కలల రాకుమారుడు అనే ఇమేజ్ కూడా రామ్ కి ఉంది. సక్సెస్, ఫెయిల్యూర్ తో సంబంధం లేకుండా అతను సినిమాలు చేసుకుంటూ వెళున్నాడు. ప్రస్తుతం పూరి జగన్నాథ్ దర్శకత్వంలో పాన్ ఇండియా రేంజ్ లో డబుల్ ఇస్మార్ట్ మూవీ రామ్ పోతినేని చేస్తున్నాడు. వీరిద్దరి కాంబినేషన్ లో వచ్చిన బ్లాక్ బస్టర్ హిట్ ఇస్మార్ట్ శంకర్ కి సీక్వెల్ గా డబుల్ ఇస్మార్ట్ తెరకెక్కుతోంది. ఇదిలా ఉంటే ఈ సినిమాని రామ్ కెరియర్ లోనే భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. అయితే కొన్ని కారణాల వలన ఈ మూవీ షూటింగ్ ఆగింది.



దీనికి రామ్ కారణం అనే ప్రచారం తెరపైకి వచ్చింది. ఇందులో ఎలాంటి వాస్తవం లేదని తెలుస్తోంది. కేవలం ఆర్థిక సమస్యల కారణంగా కొద్ది రోజులు మూవీ షూటింగ్ వాయిదా వేశారంట. ఆ సినిమా పడుంటే..! ఈ సినిమా కోసం రామ్ రెమ్యునరేషన్ తీసుకోకుండా ప్రాఫిట్ లో షేర్ తీసుకొని చేయడానికి సిద్ధం అయ్యాడు. ముందుగా అడ్వాన్స్ తీసుకొని చేయాలని అనుకున్న కూడా తరువాత నిర్ణయం మార్చుకొని ప్రాఫిట్ షేర్ కి ఒకే చెప్పాడు. దీంతో మళ్ళీ షూటింగ్ స్టార్ట్ అయ్యింది. అయితే లైగర్ మూవీ ఇంపాక్ట్ డబుల్ ఇస్మార్ట్ మీద పడినట్లు తెలుస్తోంది. వీలైనంత వేగంగా పూరి జగన్నాథ్ ఈ మూవీ షూటింగ్ కంప్లీట్ చేయడంపై ఫోకస్ చేశాడని తెలుస్తోంది.




## వేదిక నడుము మాయ.. బికినీ కంటే ఘాటుగా..



నటిగా కూడా కొన్ని సినిమాలతో అమ్మడు పలు అవార్డులను కూడా సొంతం చేసుకుంది. రెండు పదుల వయసులోకి రాకముందే సినిమా ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టిన అందాల వేదిక భాషతో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళుతోంది. ఈ బ్యూటీకి ఇప్పటివరకు ఇండస్ట్రీలో సాలిడ్ హిట్ అయితే పడలేదు. కానీ గ్లామరస్ బ్యూటీగా మాత్రం మంచి గుర్తింపు అయితే అందుకుంటుంది. నటిగా కూడా కొన్ని సినిమాలతో అమ్మడు పలు అవార్డులను కూడా సొంతం చేసుకుంది. అయితే ఆమె బ్యాడ్ లక్ ఏమిటో కానీ పెద్ద సినిమాలలో అవకాశాలు మాత్రం అస్సలు రావడం లేదు. ఇక ఎ మాత్రం ఖాళీగా ఉండకుండా అమ్మడు ప్రతి ఏడాది రెండు లేదా అంతకంటే ఎక్కువ సినిమాలు చేసుకుంటూ కనిపిస్తోంది. అలాగే నిత్యం సోషల్ మీడియాలో కూడా తన ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తోంది. ఆ సినిమా పడుంటే..! రీసెంట్ గా ఈ బ్యూటీ పోస్ట్ చేసి కొన్ని ఫోటోలు చూస్తే స్టన్ అవ్వాల్సిందే. ముఖ్యంగా తన నడుము అందాలతో ప్రతిసారి అమ్మడు సరికొత్తగా ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది. ఇటీవల మరోసారి ఈ బ్యూటీ తన నడుముతో ఫోటోలకు ఫోజు ఇచ్చిన విధానం కుర్రాళ్ళ మనసులను దోచేసింది. గతంలో బికినీలో కూడా దర్శనమిచ్చిన ఈ బ్యూటీ ఎప్పటికప్పుడు సరికొత్తగా కనిపిస్తోంది అని కామెంట్స్ చేస్తున్నారు. ఇక వేదిక మహారాష్ట్రలో పుట్టి పెరిగింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com